


Time: 60 mts | Learn Science! | Think Science! | Practice Science!

**1. అరచేతుల మధ్య పెట్టుకొని రుద్దుకుంటే పుట్టే వేడికే కరిగిపోయే లోహం ఏది?**

(ఎ) పెల్లాడియం (బి) గాలియం

(సి) కాడ్మియం (డి) లిథియం

**2. ప్రస్తుత పీరియాడిక్ టేబుల్‌లో కనిపించని ఏకైక ఆంగ్ల అక్షరం ఏది?**

(ఎ) Y (బి) A (సి) J (డి) W

**3. సెల్సియస్, ఫారెన్‌హీట్ ఉష్ణోగ్రతా మానాలు ఒకే రీడింగును చూపే ఉష్ణోగ్రత ఏది?**

(ఎ) -40 (బి) 40 (సి) 100 (డి) 212

**4. వర్షపు బిందువులు గోళాకారంగా ఉండడానికి గల కారణం ఏమిటి?**

(ఎ) పీడనం (బి) స్నిగ్ధత

(సి) తలతన్యత (డి) గురుత్వాకర్షణ

**5. సహజ పారిశుధ్య కార్మికులు అని పిలవబడే పక్షులు ఏవి?**

(ఎ)  (బి) 

(సి)  (డి) 

**6. ధ్వని గురించి అధ్యయనం చేసే శాస్త్రంను ఏమంటారు?**

(ఎ) ఆప్టిక్స్ (బి) నిమాటిక్స్

(సి) యుజెనిక్స్ (డి) ఎకౌస్టిక్స్

**7. క్రింది వాక్యాలలో ఏది అసత్యము?**

(ఎ) సూర్యునికి దూరంగా ఉన్న నేలకన్నా, సూర్యునికి దగ్గరగా ఉన్న పర్వతాల మీద చల్లగా ఉంటుంది

(బి) నీటిని వేడిచేయటం కన్నా చల్లబరచడం కష్టం

(సి) ఇనుముతో చేసిన పెద్ద పడవ నీటిపై తేలుతుంది కానీ చిన్న సూది నీటిలో మునుగుతుంది


(డి) కొవ్వొత్తి నిటారుగా ఉన్నప్పుడు మంట పైకి, కిందికి వంచినప్పుడు కిందికి వాలుతుంది

**8. పెద్ద పెద్ద వినాయకుని విగ్రహాలను చేయడానికి ఉపయోగించే 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్' సాంకేతికము ఏది?**

(ఎ) $CaSO_4 2H_2O$ (బి) $CaSO_4 1/2H_2O$

(సి) $CuSO_4 2H_2O$ (డి) $Na_2CO_3$

**9. దిగువ సూచించిన గొట్టంలో నీటి యొక్క వేగం ఎక్కడ ఎక్కువగా ఉంటుంది?**




(ఎ) A

(బి) B

(సి) C

(డి) అన్ని చోట్లా సమానం

**10. కంప్యూటర్, టెలివిజన్ వంటి పరికరాల పైభాగం (cabinet) తయారీలో ఉపయోగించే ప్లాస్టిక్ రకము ఏది?**

(ఎ) PVC (బి) పాలిథిన్

(సి) బేకలైట్ (డి) మెలమిన్

చదవండి! విద్యార్థి **చెకుముకి** చదివించండి!!

**11. మరుగుతున్న నీరు, నీటి ఆవిరి రెండూ ఒకే ఉష్ణోగ్రత కలిగి ఉన్నవి. అయితే చేయి పెట్టినప్పుడు నీటి కంటే ఆవిరి ఎక్కువగా కాలుతుంది. ఎందువల్ల?**

(ఎ) ఆవిరి యొక్క స్థితి శక్తి ఎక్కువ

(బి) మరుగుతున్న నీటి స్థితి శక్తి తక్కువ

(సి) ఆవిరి వాయు రూపంలో ఉంటుంది కావున

(డి) ఆవిరి గుప్తోష్ణం కలిగి ఉంటుంది

**12. అంగారకుడి కక్ష్యలోకి ప్రవేశించి, ఆ గ్రహానికి సంబంధించిన తొలి చిత్రాలను భూమికి పంపిన చరిత్ర సృష్టించిన 'మామ్(MOM)' భారతదేశానికే గర్వకారణం. 'మామ్(MOM)' అనగా.**




(ఎ) మార్స్ ఆర్బిటర్ మిషన్

(బి) మార్స్ ఆర్బిటర్ మెకానిజం

(సి) మ్యాన్ ఆఫ్ మార్స్

(డి) మ్యాన్యువల్ ఆర్బిటర్ మెషీన్

**13. ఒక వ్యక్తి దీర్ఘచతురస్రాకార మార్గంలో A నుండి B కు, B నుండి C కు, C నుండి D కు, D నుండి A కు ప్రయాణించి A వద్ద ఆగాడు. అతని స్థానభ్రంశం ఎంత?**




(ఎ) 4AB

(బి) 2(AB+BC)

(సి) AB+BC

(డి) 0

**14. క్రింది వానిలో ఈ సంవత్సరపు ప్రపంచ పర్యావరణ దినోత్సవపు నినాదం ఏమిటి?**

(ఎ) సముద్ర మట్టాలను కాదు- గొంతులను పెంచండి

(బి) మొక్కలు నాటండి- అడవులను పెంచండి

(సి) లైట్లను ఆపండి - విద్యుత్తు ఆదా చేయండి

(డి) తక్కువ తినండి- ఎక్కువ కష్టం చేయండి

**15. $Fe_2O_3 + 2Al \rightarrow Al_2O_3 + 2 Fe$ అను రసాయన చర్య దేనికి ఉదాహరణ.**

(ఎ) రసాయన సంయోగం (బి) రసాయన వినియోగం

(సి) రసాయన స్థానభ్రంశం (డి) ద్వంద్వ వియోగం

**16. Antacid tablets లో Medicine గా వాడే Milk of magnessia సాంకేతికము ఏది?**

(ఎ) $Mg(OH)_2$ (బి) $MgCO_3$

(సి) $Mg(HCO_3)_2$ (డి) $MgCl_2$

**17. పాలిష్ చేసినటువంటి బూటు మెరుస్తూ ఉంటుంది. కానీ పాలిష్ చేయనటువంటి బూటు మెరవదు. కారణం ఏమిటి?**



(ఎ) పరావర్తనం

(బి) వక్రీభవనం

(సి) ధృవణము

(డి) అంతర పరావర్తనము

**18. దురదగుంట ఆకుతో రుద్దినప్పుడు మనకు జిలలు కలగడానికి కారణం ఏమిటి?**

(ఎ) అసిటిక్ ఆమ్లం (బి) ఫార్మిక్ ఆమ్లం

(సి) సిట్రిక్ ఆమ్లం (డి) టార్టారిక్ ఆమ్లం

**19. ఒక ద్రావణం పగిలిన కోడిగుడ్డు పొట్టుతో చర్య జరిపినప్పుడు విడుదలయ్యే వాయువు సున్నపుతేటను పాలవలే మార్చింది. ఆ ద్రావణం ఏమిటి?**

(ఎ) NaCl (బి) LiCl (సి) HCl (డి) KCl

**20. మనం చూసే ఇంద్రధనుస్సు (VIBGYOR) నీటి బిందువు లోపల ఏ రూపంలో ఉంటుంది?**

(ఎ) వృత్తం (బి) అర్ధవృత్తం

(సి) శంఖువు (డి) గోళం

**21. బేకరీలో బ్రెడ్ తయారీకి ఈస్ట్ కలిపిన పిండి మిశ్రమం నుండి ఏ వాయువు విడుదల అవుతుంది?**

(ఎ) $O_2$ (బి) $N_2$ (సి) $CO_2$ (డి) CO

**22. క్రింద సూచించిన శాతాలలో ఏ శాతపు అసిటిక్ ఆమ్లాన్ని నీటితో కలిపి పచ్చళ్ళను నిల్వచేసే వెనిగర్‌గా వాడతారు.**

(ఎ) 5-10% (బి) 10-15%•

(సి) 20-30% (డి) 100%

**23. జంతు సంబంధ కొవ్వును వంటకు ఉపయోగించరాదు. ఎందువల్ల?**

(ఎ) ఎక్కువ మొత్తంలో సంతృప్త కొవ్వులు ఉంటాయి

(బి) అల్ప సాంద్రత గల లిపోప్రొటిన్స్, కొలెస్ట్రాలు ఉంటాయి

(సి) డయాబెటీస్, క్యాన్సర్ వంటి వ్యాధులు వస్తాయి

(డి) అన్నియు

**24. జీర్ణవ్యవస్థలో మొట్టమొదట ఆహారాన్ని జీర్ణం చేసే ఎంజైమ్ ఏది?**

(ఎ) పెప్సిన్ (బి) టయలిన్

(సి) లైపేజ్ (డి) ట్రిప్సిన్

విద్యాహక్కు చట్టం- బాలల భవితకు మార్గం

పిల్లలుండాల్సిన చోటు పాఠశాలే!

www.mescienceguru.blogspot.in

**25. ఎర్రరక్తకణాల జీవితకాలం ఎన్ని రోజులుండును?**

(ఎ) 100 రోజులు (బి) 110 రోజులు

(సి) 120 రోజులు (డి) 150 రోజులు

**26. పోలియో చుక్కల మందును కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?**

(ఎ) జోనస్ సాక్ (బి) ఎడ్వర్డ్ జెన్నర్

(సి) ఆలర్ట్ సాబిన్ (డి) లూయీ పాశ్చర్

**27. ఒక టన్ను పేపర్ తయారు చేయడానికి ఎన్ని వృక్షాలు నరికివేతకు గురౌతున్నాయి?**

(ఎ) 10 (బి) 17 (సి) 27 (డి) 37

**28. కోపం, బాధ, ఆనందం వంటి భావావేశాలను నియంత్రించు మెదడు భాగం ఏది?**

(ఎ) అనుమస్తిష్కం (బి) ద్వారగోర్థం

(సి) మజ్జాముఖం (డి) మధ్య మెదడు

**29. మన శరీరంలో మూత్రం ప్రయాణించే మార్గం ఏది?**

**మూత్రపిండాలు (1)** **మూత్రనాళాలు (2)**

**ప్రసేకం (3)** **మూత్రాశయం (4)**

(ఎ) 1, 2, 3, 4 (బి) 1, 2, 4, 3

(సి) 4, 3, 2, 1 (డి) 2, 3, 1, 4

**30. ఒక జంతు ప్రదర్శన శాలలో కొన్ని జింకలు, మరికొన్ని నెమళ్ళు ఉన్నాయి. వాటి తలల సంఖ్య 80, కాగా వాటి కాళ్ళ సంఖ్య 200. అక్కడ ఉన్న నెమళ్ళెన్ని?**

(ఎ) 80 (బి) 60 (సి) 40 (డి) 20

**31. ప్రపంచ జల దినోత్సవాన్ని ఏ రోజున జరుపుకుంటాము?**

(ఎ) మార్చి 22 (బి) ఏప్రిల్ 7

(సి) ఏప్రిల్ 22 (డి) జూన్ 5

**32. క్రింది వాటిలో భౌతికమార్పునకు ఉదాహరణ**

(ఎ) టపాకాయలు పేలడం (బి) ఇనుము త్రుప్పుపట్టడం

(సి) చక్కెర నీటిలో కరగడం (డి) కొవ్వొత్తిని వెలిగించడం

**33. ఆవుపాలు కొంచెం పసుపు రంగులో వుండటానికి గల కారణం ఏమిటి?**

(ఎ) రిబులోజ్ (బి) జాంతోఫిల్

(సి) రిబోఫ్లోవిన్ (డి) కెరోటిన్

**34. ఆహార పదార్థాలు చెడిపోకుండా నిల్వ ఉంచటానికి ఏయే విటమిన్‌లను కలుపుతారు?**

(ఎ) A & B (బి) B & C

(సి) C & E (డి) A & E

**35. భారత రాజ్యాంగం ప్రకారం ప్రజారోగ్యం, పరిశుభ్రత వ్యవస్థలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో ఎవరికి చెందుతాయి?**

(ఎ) కేంద్ర లిస్టు (బి) రాష్ట్ర లిస్టు

(సి) కాంకరెంట్ లిస్టు (డి) ఉమ్మడి లిస్టు

**36. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రతీ సంవత్సరం సగటున ఎంతమంది నీటి సంబంధిత వ్యాధులతో మరణిస్తున్నారు?**

(ఎ) 4800 (బి) 5800

(సి) 6800 (డి) 10000

**37. 10/? = 0.01**

(ఎ) 10 (బి) 100 (సి) 1000 (డి) 1


**38. క్రింది పటంలో షేడ్ చేయబడిన వైశాల్యం ఎంత?**

(ఎ) 40%

(బి) 50%

(సి) 60%

(డి) 70%




**39. ఈ క్రింది వాటిలో ఏ జంతువు తన నివాస పరిధిని చెట్లపై మూత్రవిసర్జన చేసి గుర్తిస్తుంది?**


(ఎ)


(బి)


(సి)


(డి)

**40. మానవుని శరీరంలో రక్తనాళాలేవీ లేని కణజాలం ఏది?**

(ఎ) చెవి (బి) గోరు

(సి) వెంట్రుక (డి) కార్నియా

బాల్యవివాహాలు వద్దేవద్దు - బాలికలకు చదువే ముద్దు!

బాలల చదువు - భవితకు వెలుగు

www.mescienceguru.blogspot.in


www.mescienceguru.blogspot.in

# క్రింది వాటిని బొమ్మలతో జతపర్చండి

**ఉదాహరణకు 51 - R**


41. భాష్పోత్సేకం
42. కిరణజన్య సంయోగ క్రియ
43. $CO_2$ తయారీ ప్రయోగం
44. $O_2$ తయారీ ప్రయోగం
45. ప్రకాశం బ్యారేజి
46. దవళేశ్వరం బ్యారేజి
47. వక్రీభవనం
48. డి.ఎన్.ఎ. నిర్మాణం
49. ఆర్.ఎన్.ఎ. నిర్మాణం
50. సంపూర్ణాంతర పరావర్తనం
51. శ్రీశైలం డ్యామ్


























విద్యాహక్కు చట్టం- బాలల భవితకు మార్గం

పిల్లలుండాల్సిన చోటు పాఠశాలే!

www.mescienceguru.blogspot.in